జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 13,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం

**పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు**


**33 కోట్లతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క**



ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతుందని పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్..

వివరాలు 2లో




# ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**- బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**పరకాల, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి:**

ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగుజ్జుల ప్రేమేందర్ రెడ్డి రెడ్డి అన్నారు శనివారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ అధ్యక్షతన జరగక ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి సంక్షేమ ఫలాలను అభివృద్ధి దిశలో అందించేందుకు మన దేశ ప్రధాని మోడీ అనేక సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని అందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జిల్లాల్లో,మండల గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకునేలా వివిధ రకాల సామాజిక వర్గాల ప్రజలకు,కుల సంఘాలను పార్టీ క్రియాశీలక సభ్యులను బూత్ సభ్యులను కలిసి పార్టీ విధి విధానాలను వివరించాలని అన్నారు. అదేవిధంగా నెల 13 నుండి 26 వరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ ప్రజాహిత కార్యక్రమాలను అమలుపరచడం జరుగుతుందని తద్వారా నిరుపేద ప్రజలకు ఎంతో ఆర్థిక లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమ ఫలాలను అందించుటలో పూర్తిగా విఫలమైందని రాబోయే రోజుల్లో ప్రజలు పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మి వేస్తూ సంక్షేమ ఫలాలను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందని అన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాము పై ఎందుకు కాలయాపన చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు పై ఎందుకు చర్యలు చేపడుతలేదని విమర్శిస్తూ ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టు పనులనుపునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ ఖాళి ప్రసాద్, ఆర్ పి జయంతి లాల్ ,రాజ భద్రయ్య, ఎర్రం రామన్న, బెజ్జంకి పూర్ణ చారి, సంగీత సునీత, విజయ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు .



## ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం



బానోత్ రవిచందర్ తో కలిసి మంత్రి సీతక్క ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి లోలెవల్ బ్రిడ్జి నిర్మించిందని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండేలా కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని,లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండేవిధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు.ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారంలోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని,రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల తహాశీల్దార్ విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఇఇ, అజయ్ కుమార్,ఆయా శాఖల సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. 5

## మృతదేహాన్ని తీసే ప్రయత్నం చేశారు - స్థానికులు



రాత్రి 2 గంటల ప్రాంతంలో ట్రాక్టర్ బోల్తా పడిన తర్వాత విగ్నేశ్వర్ చనిపోయాడని గుర్తించిన డ్రైవర్ అదే సమయంలో తోటి డ్రైవర్లను పిలిపించి శవాన్ని బైటికి తీసి ఈ సంఘటన నుంచి బైట పడాలన్న ప్రయత్నం చేశారని కానీ ఆటైం లో మొండ్రాయి గ్రామం నుంచి ఇటుక బట్టికి వచ్చిన ఓ వ్యక్తి చనిపోయి ఉన్న విఘ్నేశ్వర్ నీ చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోగానే ఇక్కడ ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు పరరార్ అయ్యారని స్థానికులు చెబుతున్నారు.

## రాములు నాయక్ ను సన్మానించిన ముస్కే రవీందర్



**టేకుమట్ల ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ను టేకుమట్ల మండలంలోని కుందన పల్లి గ్రామానికి చెందిన ముస్కే రవీందర్ గజమాలతో ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన లంబాడి సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా రాముల నాయక్ హాజరైనారు,తన స్నేహితుడైన ముస్కె రవీందర్ కి సమాచారం అందడంతో సమావేశ స్థలానికి వెళ్లి మిత్రుడైన రాములు నాయక్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు.

## వన ప్రేమికుడు రామయ్య మృతి తీరనిలోటు

**బిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడత నాగరాజు**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 12 :** పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మృతి దేశానికి తీరని లోటని ప్రకృతి పరిరక్షణ పట్ల అపారమైన ప్రేమతో కోట్లాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించిన ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమనిబిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడత నాగరాజు అన్నారు. సంతాపం తెలిపారు. శనివారం నాగరాజు మాట్లాడుతూ ఇంటి పేరుని వనజీవిగా మార్చుకొని హరిత విప్లవానికి రూపకర్తగా మారారని అన్నారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి, ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రామయ్య అని ఆయన సేవలను కొనియాడారు.

## హనుమంతుని వలె హిందూవులు అంతా ఏకమై ధర్మరక్షణ కోసం పనిచేయాలి

**- శ్రీశ్రీశ్రీ శ్రీకాంతేంద్రస్వామి**



**నర్సంపేట,ఏప్రిల్12,ప్రజాజ్యోతి :** విశ్వహిందూ పరిషత్– బజరంగ్దళ్ నర్సంపేట ప్రఖండ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా శనివారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శ్రీ మత్ జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీకాంతేంద్ర స్వామీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఈ దేశంలో హిందూ ధర్మాన్ని కాపాడాలి అంటే ప్రతి ఒక్క యువకుడు కంకణబద్ధుడై హనుమంతునిల పనిచేయాలని వారు సూచించారు, హనుమంతుడు ధర్మం కోసం పనిచేసే వాడు అని , ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు హైందవ ధర్మ రక్షణ కోసం పని చేయాలని అన్నారు, హనుమంతుడు ధైర్య సాహసాలకు ప్రతీక అని, హనుమంతుడు, రామ లక్ష్మణులు ప్రతినిత్యం హైందవ ధర్మ సంస్థాపన కోసం పనిచేశారని, హనుమంతుడు ధర్మం కోసం హనుమంతుని వలె సమయం వస్తే ధర్మం కోసం లంకను తగలబెట్టడానికి కూడా వెనకడుగు వేయలేదు అని హనుమంతుడు లంకను సైతం తగలబెట్టిన సందర్భాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని హైందవ ధర్మానికి కష్టం వస్తే అదే విధంగా హిందూ యువతీ,యువకులు కోట్లడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతీ ఇంట్లో సబ్యులు భగవత్ గీతను తప్పకుండా చదవాలని సూచించారు, ప్రతి ఇంట్లోని హిందూ యువతీ యువకులు విశ్వహిందూ పరిషత్ బహిరంగల్ వంటి హిందూ సంఘాలలో చేరి ధర్మరక్షణకై పాటుపడాలని స్వామివారు సెలవుఇచ్చారు.అలాగే ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందికి పైగా భక్తులు పాల్గొనారని విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ నర్సంపేట ప్రఖండ అధ్యక్షులు చొల్లేటి జగదీష్, నర్సంపేట ఆర్ఎస్ఎస్ సంఘచాలకులు మోతే సమ్మిరెడ్డి,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్,బజరంగ్దళ్ నర్సంపేట కన్వీనర్ శోభన్, విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ ఉపాధ్యక్షులు రవీందర్ శర్మ, విభూది శివ కుమార్,భాషబోయిన వెంకటేష్, గజ్జల దేవేందర్, చరణ్, వీరన్న, క్రాంతి కుమార్, రాజేందర్, రాజు, భీమ్ రాజ్, హరీష్, కుమార్, ముస్కూరాజేందర్, అ–రవింద్, శ్రీకాంత్, సుదర్శన్,గణేష్ అలాగే వివిధ హిందూ సంఘాల బాధ్యులు మరియు ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రావూరు నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఎన్నిక..



**పర్వతగిరి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం రావురు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రావూరు గ్రామంలో ఏప్రిల్ 14 రోజున విగ్రహ ప్రతిష్టాపన కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు. అధికారులు మరియు దళిత వివిధ ప్రజా సంఘాల నాయకులు. ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,పెద్దలు వివిధ యువజన సంఘాల నాయకులు. అధ్యక్షులు కొమ్ము రమేష్ , ఉపాధ్యక్షులు వేల్పుల భాస్కర్, కార్యదర్శి ఆబర్ల రవి, సహాయ కార్యదర్శి కొమ్ము వెంకన్న, కోశకఅధికారి కందికట్ల భాస్కర్, సలహాదారు కొమ్ము భాస్కర్, యూత్ నాయకులు, జిల్లా నవీన్,కొమ్ము రాకేష్, ఆబర్లరమేష్, కొమ్ము రంజిత్, కొమ్ము అజయ్, కొమ్ము అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**- దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు**
**- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ నందు ఐ కే పీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామం నందు పౌర్ణమి గ్రామైక్యా సంఘం (ఐకెపి) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా పాల్గొని డిఆర్డివో కౌసల్య తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ....ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. ఈ సన్న బియ్యం తో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్న గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, సీనియర్ నాయకులు పో శాల వెంకన్న గౌడ్, మహమ్మద్ చోటు, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడులు ఏపీ కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో వెంకటరమణ , ఎంఆర్ఓ విజయ్ సాగర్, వ్యవసాయ శాఖ అధికారులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం

**- మళ్లీ బిఆర్ఎస్ వైపు ప్రజల ముగ్గు - వరంగల్ కేసీఆర్ సభను విజయవంతం చేయాలి - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని త్వరలో ప్రభుత్వం పతనం తప్పదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జోస్యం చెప్పారు. ప్రజలు బిఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని వరంగల్లో జరుగు కేసిఆర్ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట ఎం ఎం ఆర్ గార్డెన్ లోబిఆర్ఎస్ పార్టీ విస్తృత మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడారు..రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆతి త్వరలోనే కూలిపోతుందని చెప్పారు. అందుకోసమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదని ఆరోపించారు. దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు దొంగ హామీలు,మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. ఈనెల 27న జరిగే 25వ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు...

## మండు వేసవిలో జలకళ..
## ఫలించిన పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ కృషి



**డోర్నకల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
ల్లమున్నేరు జలకళతో తొనికిసలాడుతోంది. అదీ మండు వేసవిలో ఇలా జలకళ సంతరించడంతో డోర్నకల్ మండలంలోని చాపలతండ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పట్టణవాసులకు నీటి సౌలభ్యం మరింత పెరిగినట్టే అని చెప్పవచ్చు,మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నీటికి కటకట ఏర్పడుతున్న పరిస్థితి అక్కడక్కడా ఉంది. దీన్ని సైతం నివారించడానికి..డోర్నకల్ పట్టణ ప్రజలురైతన్నలు నీటికోసం ఇక్కట్లు పడరాదన్న లక్ష్యంతో పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, చొరవతో నీటిని విడుదల చేశారు. బానోత్ మోహన్ ఆధ్వర్యంలో చాపల తండా వాసులతో కలిసి గంగా మాతకు పూజలు నిర్వహించారు. బానోత్ మోహన్ మాట్లాడుతూ మండువేసవిలో మున్నేరు కి జలకళ సంతరించుకోవడం ఆనందంగా ఉందన్నారు . రామచంద్రనాయక్ కి బలరాం నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో, జి లక్ష్మణ్, జి బాలు మాజీ వార్డ్ నెంబర్, బి తారు, రామలింగచారి, ధరావత్ బిక్షం, ఎం రవి, బి కిషోర్, బి బాలు, బి కీమా, పాల్గొన్నారు..

## పోషణ పక్షం కార్యక్రమం నిర్వహణ



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :**
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దబాయి తండా అంగన్వాడీ టీచర్ సునీత ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధి కూలీలకు పోషకాహారం, చిరుధాన్యాల ప్రాముఖ్యత, చేతి శుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత, ఆశ వర్కర్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'యువ వికాసం' పొందేదెలా..?

**- కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు ఇచ్చిన అర్జీలు లక్షల్లో పెండింగ్.**
**- నేటి నుంచి వరుసగా మూడు రోజుల సెలవులతో వాటి జారీకి ఇబ్బందులు**
**-14 తో ముగియనున్న దరఖాస్తు గడువు**
**- ఆందోళనలో యువత**
**- దరఖాస్తు గడువు పెంచాలని డిమాండ్**
**- పరకాల టిడిపి బాధ్యుడు కందుకూరి నరేష్.**

**వరంగల్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**
యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు ఈ నెల 14 (సోమవారం)తో ముగియనుండగా.. అవసరమైన ధ్రువపత్రాలు అందక లక్షల మంది ఆందోళన చెందుతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దారు కార్యాలయాల్లో 6 లక్షలకుపైగా అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు రెండో శనివారం, ఆదివారం, సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు పని చేయవు. దీంతో ఈ పెండింగ్ అర్జీలు ఎలా పరిష్కారమవుతాయని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మెరుగైన రాయితీతో రూ. 4 లక్షల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించడంతో యువత ఈ పథకానికి భారీగా దరఖాస్తు చేసుకుంటోంది. ఇప్పటివరకూ 14 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

**ఏళ్ల తరువాత పథకం రావడంతో..**
ఆరేళ్ల విరామం తరువాత మళ్లీ స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసే అవకాశం రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత ఆశలు పెట్టుకుంది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ మార్చి 15న ప్రారంభించినా... అప్పటికి రుణాల పరిమితి, కేటగిరీలు, రాయితీ నిధులపై స్పష్టత రాలేదు. పది రోజుల తర్వాత.. అంటే మార్చి 25న ఈ పథకం విధి విధానాలపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ తరువాత ఈబిసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టింది. మీసేవ ద్వారా జారీచేసిన కుల




ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని స్పష్టంచేసింది. దీంతో గతంలో ఇచ్చిన కులధ్రువీకరణ పత్రాల స్థానంలో.. మీసేవ ధ్రువీకరణల కోసం యువత పెద్ద ఎత్తున దరఖాస్తు చేసింది. రేషన్‌కార్డు లేకుంటే ఆదాయ ధ్రువీకరణ ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో.. లక్షల మంది ఆ పత్రాల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు ఇచ్చారు. ఇలా ఇప్పటివరకు మీసేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 16 లక్షలకుపైగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు అర్జీలు వచ్చాయి. వీటిలో 10 లక్షల దరఖాస్తులను మాత్రమే అధికారులు ఆమోదించారు. సర్వర్‌పై ఒత్తిడితో రెవెన్యూ కార్యాలయాల్లో వీటి పరిష్కారం నిలిచిపోతోంది. ఈ పథకం విధివిధానాలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి సెలవులు ఎక్కువగా వచ్చాయి. రంజాన్, ఉగాది, జగ్జీవన్‌రామ్ జయంతి రోజుల్లో రెవెన్యూ కార్యాలయాలు పనిచేయలేదు. ప్రభుత్వం ఈ నెల 14వ తేదీని గడువుగా ప్రకటించగా.. ఈ నెల 12, 13, 14 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయడంలేదు. దీంతో ధ్రువీకరణ పత్రాలు అందని దాదాపు 6 లక్షల మంది ఆందోళన చెందుతున్నారు. ఈ పత్రాల కోసం శుక్రవారం యువత భారీసంఖ్యలో కార్యాలయాల వద్ద ఎదురుచూస్తూ కనిపించింది.

**దరఖాస్తు సమయంలోనూ సర్వర్ సమస్యలు**
యువ వికాసం దరఖాస్తు చేయడానికి రూపొందించిన ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో సర్వర్ సమస్యలు నెలకొన్నాయి. దరఖాస్తు సమయంలో తరచూ సర్వర్ ఎర్రర్ మెసేజ్ రావడం పరిపాటిగా మారింది. దీంతో ఒక్కో దరఖాస్తు చేయడానికి కనీసం అరగంటకు పైగా ఎదురుచూడాల్సి వస్తోందని యువత పేర్కొంటున్నారు.

**దరఖాస్తు గడువు పెంచాలని డిమాండ్**
రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలని టిడిపి పరకాల బాధ్యుడు కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. సర్వర్ సమస్యలు తలెత్తి ఎందరో దరఖాస్తు చేసుకోలేదని ఆయన తెలిపారు. మూడు రోజులు వరుసగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు రావడంతో సర్టిఫికెట్ల జారీలో ఎంతో జాపీయం జరిగిందని అని తెలిపారు ప్రభుత్వం నిరుద్యోగులు పక్షాన నిలిచేందుకు దరఖాస్తు గడువు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

**- కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్**




**నర్సంపేట,ఏప్రిల్ , 12(ప్రజాజ్యోతి):**
నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని కులవివక్ష పై ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరురి కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు నర్సంపేట పట్టణ స్థాయి సమావేశం జరిగింది కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షుడు హనుమకొండ సంజీవ అధ్యక్షత జరిగింది. లిముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం ,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరాని తనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కులవివక్ష అంటరాని తనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు..సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు క్షేత్రస్థాయిలో గ్రామీణ కుల వివక్ష పై సర్వే నిర్వహిస్తామని అంబేద్కర్ జయంతి సభలు నిర్వహించి ఏప్రిల్ 15 నుండి 30 వరకు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామన్నారు 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల పరిరక్షణ దినం నిర్వహిస్తూ కులయివక్షకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతులు చేయాలన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ప్రకారంగా ప్రతి వారం చివరి రోజున పులియోక్షపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు అధికారులు ప్రజా ప్రతినిధులు కుల వివక్ష నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు కుల వివక్ష పై ప్రతిఘటన పోరాటాల్లో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు వ్యక్తులు శక్తులు సహకరించాలన్నారు . ఈ సమావేశంలో కేవీపీఎస్ నర్సంపేట పట్టణ కార్యదర్శి మొలుగూరి రాజు , అధ్యక్షులు సింగారపు బాబు, కమిటీ సభ్యులు జన్ను రమేష్ , ధార మహేందర్, మహేష్, ప్రశాంత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
మండలంలోని హక్య తండా గ్రామం లో ఉన్న అంగన్వాడీ ఆధ్వర్యంలో భాగంగా శనివారం చిన్నారులకు సామూహిక పోషణ పక్షం,అక్షరాభ్యాసాన్ని తల్లుల సమక్షంలో నిర్వహిించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ సరళ, కార్యదర్శి విద్యాసాగర్ పాలొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సరళ , అంగన్వాడి టీచర్ రజీత మాట్లాడు తూ.. అంగన్వాడిలో ఎలాంటి ఒత్తిడి లేకుండా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య బోధన అందించడం జరుగుతుందన్నారు .ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నామని అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారుల తల్లిదండ్రుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని చిన్నారుల తల్లిదండ్రులను సూచించారు. వారం రోజుల నుంచి విద్యార్థులకు నేర్పించిన విద్య బోధన తల్లిదండ్రుల సమక్షంలో సమీక్షించారు. విద్యాభ్యాసం చేయించిన చిన్నారులతో అక్షరాలను దిద్దించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భూక్య రజిత, ఆశవర్కర్ ఎస్తేరు, ఆయా కవిత, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

**కులమతాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతుంది...**
**జిల్లా ఉపాధ్యక్షుడు డా"బత్తుల శ్రీనివాస్ యాదవ్**



**డోర్నకల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, దాన్ని మౌలిక సూత్రాలను బలహీన పర్చేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడదామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శనివారం రాము తండా, అమ్మపాలెం, తాసిల్దార్ గ్రామాల్లో నిర్వహించిన జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొనిఈ సందర్భంగా డా"బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు బీజేపీ అన్యాయం చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా యువకులు, ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బలహీన వర్గాల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని, అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఏడాది కాలంలో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమం అయలోమండల పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, సీనియర్ నాయకులు అంగోతు వెంకన్న, డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, రాము తండ అధ్యక్షుడు జి వినోద్, నల్లమాస రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్లపల్లి రాము, బండి ఉదయ్, బానోత్ శ్రీనివాస్, డిజె శ్రీనివాస్, బంటి, వల్లభనేని రవి ,డి శ్రీను, చిన్న వెంకన్న, జీ లక్ష్మయ్య, డి ఉపేందర్, వనం రాకేష్, బలబోయిన వీరబాబు, తురక రమేష్ జోగి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**దామెర, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**
రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం లాదెళ్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్బంగా చైర్మన్ మరియు పాలకవర్గం మాట్లాడుతూ.. లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 56 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా . జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ. గంగాధర్, టి. సురేష్, శ్రీకాంత్, నర్సింహచారి, పోషాలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని దొడ్డి దారిన సీఎం

**ఉద్యమ సమయంలో మీ ఆస్తుల విలువ ఎంత. ఇప్పుడు ఎంత**
**సోనియాగాంధీ దయవలనే ప్రత్యేక రాష్ట్రం**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి, కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ... బిఆర్ఎస్ పార్టీ ముందుగా ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేసి రజతోత్సవ సభను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉద్యమంలో ఉన్నప్పుడు ఆస్తుల విలువ ఎంత 10 సంవత్సరాల పాలన తర్వాత ఆస్తుల విలువ ఎంతో, ప్రజలందరూ గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ దయ వల్ల అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కుతోటి ఉద్యమాలను అడ్డుపెట్టుకొని దొడ్డి దారిన సీఎం గా కెసిఆర్ అయ్యారని విమర్శించారు. మళ్లీ మాయమాటలకు మోసపోవడానికి సిద్ధంగా తెలంగాణ ప్రజలు లేరన్నారు. అన్ని రకాల పథకాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు దగ్గర వుతుం దని అలాంటి నాయకుడి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదన్నారు. జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు సత్యనారా యణ, రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.



## హనుమాన్ శోభాయాత్రలో ఉచిత మజ్జిగ పంపిణీ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**
హనుమాన్ జన్మోత్సవం సందర్భంగావిశ్వహిందూ పరిషత్– బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణం వద్ద నుండి హనుమకొండ హనుమద్గిరి పద్మాక్షి గుట్ట వరకు వీర హనుమాన్ విజయ శోభాయాత్ర శనివారం నిర్వహించడం జరిగింది. రంగశాయిపేటకు చెందిన ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్లు తాళ్లపల్లి అర్జున్, ఆరె కార్తీక్, బక్కి రంజిత్ కుమార్ లు భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీర హనుమాన్ శోభాయాత్రకు వచ్చిన భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుసుమ సతీష్, తిరుపతి రెడ్డి, కపిల్, చాపల నాగరాజు, రామోజు మోహనాచారి, బోయిని రాజు, తోట కృష్ణ, చాపల సుదీర్, ఇమ్మడిశెట్టి కిషన్, ముత్తినేని విజయచందర్, గాదె రాకేష్ మరియు పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు, స్థానిక బిజెపి నాయకులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, జయశంకర్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ శ్రీ హర్షిణి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్‌ను దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసినా ఫలించవన్నారు. దేశంలోనే ఎక్కువ విగ్రహాలు అంబేద్కర్‌వే ఉన్నాయని, ఎన్ని కుట్రలు చేసినా విగ్రహాల ఏర్పాటును ఆపలేకపోతున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో అన్నివర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా రచించారని, కేవలం ఎస్సీలకు మాత్రమే మేలు చేస్తే బీసీ రిజర్వేషన్‌లు ఎలా సాధ్యమయ్యాయని, ఈనాడు 42శాతం రిజర్వేషన్‌లు అడిగే హక్కు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఈనాడు అంబేద్కర్ అంటే తెలియని వాళ్లు కేవలం ఎస్సీల కోసమే ఆలోచన చేసిండ్లని అనాలోచితంగా మాట్లాడుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరి వాడు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాల న్నారు. అంబేద్కర్ అంటే అందరివాడని ఆలోచన వచ్చే విధంగా లక్ష్మారెడ్డి సొంత ఖర్చులతో ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. 7

## అర్ధిక సాయం అందచేసిన మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ



**నర్సంపేట, ప్రజాజ్యోతి**
నర్సంపేట మున్సిపాలిటీ పట్టణం లోని పదో వార్డులో గల పోచమ్మ కాలనీ కి చెందినటువంటి పోలబోయిన ఆగమ్మ గారు ఆకస్మిక మరణం పొందడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పదోవ వార్డు మాజి కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తదనంతరం ఆగమ్మ గారి భౌతిక గాయనికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అర్ధిక సాయం అందచేసిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఈ కార్యక్రమంలో వార్డులోని ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి మామిడాల బిక్షపతి వలుస సత్యనారయణ పస్తం ఎల్లాస్వామి వలుస అది నారయణ జక్క రవిందర్ పస్తం కృష్ణ అరెపెల్లి కిరణ్ తది తరులు పాల్గొని సంతాపాం తెలియజేయడం జరిగినది.

## అంబేద్కర్ జ్ఞాన యాత్రను విజయవంతం చేయండి

**-జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు**




**వర్ధన్నపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి ):**
ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న జ్ఞాన యాత్రలో జిల్లా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు పిలుపునిచ్చారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అంబేద్కర్ అందరి వ్యక్తి, అందరి శక్తి అని కొందరికే పరిమితం చేయడం సరికాదన్నారు. అలాగే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుపుతున్నట్లుగానే అన్నివర్గాల వారిని భాగస్వామ్యం చేస్తూ ఈ ఏడాది కూడా విజ్ఞాన యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. పది విభిన్న మతాలు, 25 వేల కులాలున్న మన భారత దేశంలో కాలమాన పరిస్థితులకు, ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే గొప్పగా రూపొందించారని వారు కొనియాడారు. భారత రాజ్యంగ విలువలను వివరిస్తూ వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వరకు సాగే ఈ యాత్రలో దళిత, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువతతోపాటు అన్నివర్గాల ప్రజలు పాల్గొని అంబేద్కర్ మహాశయునికి నివాళులర్పించాలని డీసీసీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మారుపాక ఎల్లయ్య, రైల్వే జేఏసీ అధ్యక్షులు కోంద్ర నర్సింహారావు, మాల మహానాడు జాతీయ నాయకుడు మన్నె బాబురావు, డీబీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కదారి కుమార్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పనికల శ్రీనివాస్, విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బండి అశోక్, 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మణీంద్రనాథ్, మాల మహానాడు నాయకులు కాళేశ్వరపు రామన్న తదితరులు పాల్గొన్నారు... 8

## బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆహ్వానించిన దళిత ప్రజా సంఘాల జేఏసీ




**నర్సంపేట,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి ):**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి స్వగృహంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ. ప్రతినిధి బృందం కలవడం జరిగింది. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని ఆహ్వానించడం జరిగింది. దానికి ప్రతినిధి బృందంతో నేను వస్తున్నాను అని తెలిపారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సమాజంలోని అసమానతల తొలగింపు కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పాల్గొన్న దళిత ప్రజా సంఘాల జేఏసీప్రతినిధి బృందంలో పాల్గొన్న ప్రతినిధులు. డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్,దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజాసంఘాల కో కన్వీనర్ బొట్ల నరేష్ విద్యార్థి సంఘాల ప్రతినిధి శనిగరం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఏప్రిల్ 14న జరుగు జయంతి కార్యక్రమానికి నర్సంపేట టౌన్ లోని ప్రభుత్వ అధికారులు. ప్రజా ప్రతిని ధులు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాలు వామపక్ష భావజాల పార్టీలు కవులు కళాకారులు సామాజిక ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారులు విద్యావంతులు కుల సంఘాల ప్రతినిధులు విద్యావేత్తలు ప్రజలు ప్రజాస్వామిక వాదులు స్వచ్ఛందంగా పాల్గొని జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిస్తున్నాం.

## కామ్రేడ్ సూరబాక నాగన్నకు విప్లవ జోహార్లు

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



**బయ్యారం,ఏప్రిల్ , 12(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామగుండల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరబాక నాగన్న శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. 1969 నుండి కమ్యూనిస్టులతో ప్రయాణాన్ని ప్రారంభించిన నాగన్న కుటుంబం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చివరి దాకా ఆ జండాతోనే కొనసాగారు. నాగన్న తమ్ముడు సూరబాక క్రిష్ణ ఎమర్జెన్సీ కాలంలో పోలీసులచే బూటకపు ఎన్ కౌంటర్ చేయబడ్డాడు. నాగన్న భార్య కూడా పార్టీకి అండదండగా నిలబడేవారు. పోలీసు నిర్బంధం, మాఫియా ముఠా దాడులు కొనసాగిన కాలంలో కూడా వాటిని ఎదుర్కొని దృడంగా నిలబడ్డారు. నాగన్న భార్య కరోనా కాలంలో మృతి చెందారు. ఆ తర్వాత కూడా నాగన్న పార్టీ మద్దతుదారుగా కొనసాగుతూ అమరుడయ్యాడు. నాగన్న మృతదేహం ంపై పార్టీ నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూ బాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని,తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడని అన్నారు. నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు. పార్టీ జిల్లా డివిజన్ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, బానోత్ నర్సింహా,మేకపోతుల నాగేశ్వర రావు, భూక్యా రాము,వాసం బుచ్చిరా ములు,గట్ల లక్ష్మయ్య,మాడె రంగయ్య ,గుగులోత్ ధర్మా,జిన్నారపు భాస్కర రావు పాల్గొన్నారు.

## గుమ్మడి మహేష్‌ను హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**కేసును సిబిఐ కి బదిలీ చేయాలి**

**ది ఆదివాసి సంక్షేమ పరిషత్**

**బయ్యారం ఏప్రిల్ , 12(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా,భద్రాద్రి జిల్లా, మహబూబాబాద్ జిల్లా నాయకులతో కలిసి సీతంపేటలో మాట్లాడుతూ. పది సంవత్సరాల క్రితం బతుకు దెరువు కొరకు సీతం పేటకి వలస వచ్చిన గంధంసిరి కృష్ణ (40 సం.) గంధసిరి మంజుల(30 సం.) అనే బిసి గౌడ కులానికి చెందిన గిరిజనేతర వ్యక్తులు గుమ్మడి మహేష్ అనే ఒక ఆదివాసి ఉద్యోగస్తుని అతి కిరాతకంగా ఇంట్లో మంచంపై నలుగురు సహాయం తో బంధించి,నోట్లో గుట్టలు పెట్టీ చేస్ట్ పై పిడిగుద్దులు గుద్దుతూ కిరాయి మనుసులతో కొట్టి చంపించి ఆరు నెలలు గడుస్తున్నా కానీ ఇద్దరిని మాత్రమే అరెస్టు చేసి చేతులు



దులిపేసుకున్న పోలీసులు మిగతా వారిని ఎందుకు అరెస్టు చేయలేదో సమాజానికి తెలియపరచాలని డిమాండ్ చేశారు. మా ప్రాంతంలో అన్యకులస్తులకు ప్రవేశం లేదు,ఇల్లు కట్టడానికి లేదు,అట్లాంటి వ్యక్తులు ప్రవేశించి మా భూములు,మాఆస్తులు మా ఉద్యోగాలు రిజర్వేషన్లని బలవంతంగా లాక్కోవడమే కాకుండా,అన్యాయం ను ప్రశ్నించిన మహేష్‌లాంటి యువకులను అతి కిరాతకంగా చంపుతుంటే మాకు రక్షణ కల్పించాల్సిన అధికారులు,పోలీసు యంత్రాం గం నిర్లక్ష్యం వహించడం ఏంటి అని ప్రశ్నించారు. దీనిపైన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ గ తక్షణ మేచౌరవ తీసుకొని ఈ కేసును పరిష్కరించకపోతేసీతం పేటలోని గిరిజనేతరుల ఇళ్ళను మొత్తం మా ఆదివాసి ప్రజలు ధ్వంసం చేసే ప్రమాదం లేకపో లేదు అని హెచ్చరించారు .మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి. సిద్దబోయిన భాస్కర్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరావు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు. వి సి దొర,యల్లబోయిన రామ్ ప్రసాద్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈక నాగేశ్వరావు ,మహబూబాబాద్ గౌరవ అధ్యక్షులు పెండెకట్ల సమ్మయ్య,ఖమ్మం జిల్లా కార్యదర్శి యదల్లపల్లి శ్రీను సీతంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ఏర్పాట్లను పరిశీలించిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతారావు**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) రజతోత్సవ సభ ఏప్రిల్ 27న హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలం చింతలపల్లిలో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో ఈ సభ ఏర్పాట్లను మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు పరిశీలించారు. వారు మాట్లాడుతూ 1500 ల ఎకరాల్లో జరగబోయే రజతోత్సవ భారీ బహిరంగ సభకు రైతులు వారి భూములను సంతోషంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చి వారే భూమిని చదును చేయడం సంతోషకరం అన్నారు. సభా ప్రాంగణాన్ని, వాహన పార్కింగ్, ప్రజలు కూర్చునే ఏర్పాట్లు, టెంట్, ధ్వనివ్యవస్థ తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే మహాసభగా ఇది నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్, ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, తెలంగాణ రైతు రక్షణ సమితి అనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, సీనియర్ నాయకులు ఎల్తూరి స్వామి, కుర్ర సాంబమూర్తి గౌడ్, డి. రాజేశ్వరరావు, యూత్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్, ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లయోలా పాఠశాల ఘటనపై విచారణ.

**-పాప తల్లిదండ్రులు లేకుండా విచారణ చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి**

**పర్వతగిరి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో శుక్రవారం రోజున యూకేజీ విద్యార్థినినీ ఉపాధ్యాయురాలు కొట్టిన ఘటనపై శనివారం రోజు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పాఠశాలను సందర్శించి పత్రికల్లో ప్రచురితమైన వార్తలను పరిగణలోనికి తీసుకుని, పాప తల్లిదండ్రులు లేకుండా విచారణ చేశారు . జరిగిన ఘటనపై పాఠశాల ఆవరణలో యాజమాన్యాన్ని వివరణ కోరగా సంఘటనకు బాధ్యత వహిస్తూ క్రమశిక్షణ చర్యలు కింద సంబంధిత ఉపాధ్యాయురాలిని పాఠశాల నుండి తొలగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపిందని అన్నారు. భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు చేపడతామని యాజమాన్యం తమకు తెలిపిందని అన్నారు. మండల విద్యాశాఖాధికారి లయోలా పాఠశాలలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యార్థులను కొట్టడం, గాయపర్చడం లాంటివి నిబంధనలకు విరుద్ధమైన చర్యలని అన్నారు. ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యం ద్వారా లిఖితపూ ర్వక వివరణను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకు ంటామని యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగిందని అన్నారు.

# నాంచారమ్మ జాతరకు సహకరించండి

**-అదనపు కలెక్టర్ ను కలిసిన ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు**




**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**
ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుని సహకరించాలని ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు కోరారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు ను కలువగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. లోకిని రాజు మాట్లాడుతూ..కాకతీయుల పాలన కాలంలో రామప్ప దేవాలయం తో పాటు నిర్మించబడిన పంచకూట ఆలయాన్ని ఎరుకల నాంచారమ్మ దేవాలయంగా పిలుచుకుంటారని అన్నారు. 2017 సంవత్సరం నుండి ఐదు రాష్ట్రాల ఎరుకల కులస్తులను ఏకం చేసి ఇక్కడ జాతర నిర్వహిస్తు న్నామని,గతంలో చుట్టుప క్కల వారు మాత్రమే దర్శించుకునే ఆలయాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారుల సహ కారం తో భక్తులు ఎక్కువ సంఖ్యలో సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. ఈసా జాతరకు వచ్చే భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయాన్ని పునర్నిర్మాణం పేరుతో విప్పి కుప్పపెట్టారని ప్రభుత్వం స్పందించి ఎరుకల నాంచా రమ్మ ఆలయానికి పూర్వవైభవం తీసుకు వచ్చేలా పునర్మించాలని కోరారు. ఆయన వెంటములుగు జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి బిక్షపతి,పల్ల కొండ భాస్కర్, మేడ బంగారయ్య, పాలకుర్తి సురేష్,దేవర్ల పరమేష ,కేతిరి అశోక్,పాలకుర్తి ప్రమీల, కురా కుల సరోజన, భూపాల పల్లి జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి సుభాష్,అంగిడి ప్రశాంత్, దేవర కొండ లక్ష్మణ్,సుల్తాన్ సుధాకర్, దుగ్యాల రామ్, సుల్తాన్ రవి,హన్మకొండ జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు మానుపాటి రమేష్, సురేందర్,గణేష్ వరంగల్ జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు ఓని సదానందం, దుగ్యాల రామ్ తదితరులు ఉన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి**

**రాయపర్తి, ఏప్రిల్ 12 ,ప్రజా జ్యోతి**
రాయపర్తి మండలం లోని వివిధ గ్రామాల లో శనివారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి హాజరై జే త్రం తండా, రాయపర్తి మహబూబ్నగర్, బందన పెల్లి కొత్తూరు, పెరిక వేడు కొండాపురం, గట్టుకల్లు, పూకళ్ళు, సన్నూరు బాల్నాయక్ తండ వెంకటేశ్వర పెల్లి పోతిరెడ్డిపల్లి జగన్నాధపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని మోసపోవద్దని ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రవేశపెట్టింద న్నారు. సన్న రకం పండించిన రైతులు తేమ లేని ధాన్యాన్ని మార్కెట్కు తీసుకొని వస్తే వారికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ అదనంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ల ప్రభుత్వం కాదని అన్నారు. రైతు బీమా రైతు భరో సా మహిళా సంఘం కోట్ల రూపాయలు రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, అన్ని వర్గాలవారికి న్యాయం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యాన్ని విక్రయించుకో వాలి అన్నారు. ఈ కార్యక్రమంల



వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం, ఐకెపి సీసీలు దేవేంద్ర అనిత సిఏలు హసిన పుష్ప కాంగ్రెస్ నాయకులు మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.,

# లంబాడీల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి



**నర్సంపేట,ఏప్రిల్ , 12(ప్రజాజ్యోతి):**
నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ లో జరిగే లంబాడీల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని నర్సంపేట నియోజకవర్గం లోని లంబాడి విద్యార్థులు మేధావులు కార్మికులు కర్షకులు పార్టీలకు అతీతంగా లంబాడి జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం మన హక్కులను రాబట్టుకోవడం కోసం లిమనమెంత మందిమో మనకంత వాటా లంబాడీలు రాజ్యాధికారం కోసం తప్పనిసరిగా స్వచ్ఛందంగా వచ్చి సభను విజయంతం చేయాలని మరియు ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని జాతీయ పండుగగా గుర్తించాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో తీజ్ పండుగను గుర్తించి సెలవు దినముగా ప్రకటించాలని తద్వారా రాష్ట్రంలో ఉద్యోగులు తీజ్ పండుగ ఉత్సవాలు సంతోషంగా నిర్వహించుకుంటారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు జరుగుతున్నటువంటి మైదాన ప్రాంతంలో కావచ్చు ఏజెన్సీ ప్రాంతంలో కావచ్చు అనేక రకాల అన్యాయం జరుగుతున్నది ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోగా ఏజెన్సీలో 100% రిజర్వేషన్లు కల్పించాలని మైదాన ప్రాంతంలో జిల్లాకు ఒకటి చొప్పున ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుందాం అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో లంబాడీలకు కేటాయించినటువంటి ట్రైకార్ బడ్జెట్ కావచ్చు ఇతర బడ్జెట్ కావచ్చు తూచ తప్పకుండా అమలు చేసే విధంగా ప్రభుత్వంతో పోరాటం చేసి సాధించుకుందాం. మరియు ట్రై కార్ లోన్స్ అందరితో కలిపి కాకుండా సపరేట్గా గిరిజనులకు నోటిఫికేషన్ ఇచ్చి వారి ద్వారా దరఖాస్తు తీసుకొని వారిని ఆర్థిక పరంగా అభివృద్ధి చేసే విధంగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం అందుకే లంబడిలా ఐక్య సదస్సు లంబాడీల ఆత్మీయ గౌరవ సదస్సు నిర్వహిస్తున్నాం. ఇందులో లంబాడి ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా అందర్నీ ఆహ్వానిస్తున్నాం అందుకని నిరుద్యోగ మృతి యువకులు లంబాడి గిరిజనులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిస్తున్నాం అజ్మీర శంకర్ నాయక్ డివిజన్ అధ్యక్షులు ,రమేష్ నాయక్ ధారావత్ సుభాష్ నాయక్ బోడ సురేష్ నాయక్ బోడ మురళి నాయక్ పాల్గొన్నారు..

# ఘనవిజయంగా శ్రీ హనుమాన్ విజయ శోభా యాత్ర




**నర్సంపేట,ఏప్రిల్12,ప్రజాజ్యోతి**
నర్సంపేట మండలం పరిధి విశ్వాహిశీదు పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 3:30 శ్రీ అయ్యప్ప దేవాలయం లో హనుమాన్ చాలీసా, పూజా కార్యక్రమం తో ప్రారంభమై నర్సంపేట ప్రధాన రహదారి మెయిన్ చౌరస్తా మీదుగా అంబేత్కర్ సెంటర్, జయలక్ష్మి సెంటర్ మరియు పాకాల రోడ్డు నుండి మన సర్వపురం హనుమాన్ దేవాలయం వద్ద హారతి తో శోభయాత్ర జనసంద్ర ముతో మహిళల కొలతాలు ఆటా పాట కాషాయ కపిరాజు జెండాతో హనుమాన్ భక్తులు సంగ్ ప్రచారక్ సంచాలకులు భక్త జనుల మధ్య ట్రాఫిక్ అంతరాయముతో ప్రశాంతంగా ముగుసింది, ఇట్టి విజయ శోభా యాత్ర కు ముఖ్య అతిధిగా నందికొండ జగద్గురు కాలహస్తచార్య సంస్థానం శ్రీ గాయత్రి పీఠం శ్రీశ్రీశ్రీ డా. కాంతేంద్ర స్వామీజీ స్వయంగా మంగళా శాషనములు అందించి హిందూ ధర్మము కాపాడాల్సిన బాధ్యత మన హిందువులందరిపై ఉండాలని శ్రీ వీర హనుమాన్ శ్రీరామ కార్యాన్ని భక్తితో సులభంగా జయముతో వచ్చిన ఈ రోజే శ్రీఆంజనేయ విజయం శోభా యాత్ర అని వేల సంఖ్యలో మీరందరు ఈ రోజు పాల్గొన్న మీకు వచ్చే వికృత ఆకృత్యము లను ఎలాంటి సమస్య ఐనా ఛేజించాలని మి అందరికి విజయం సిద్ధించాలని అందరికి శ్రీ ఆంజనేయ స్వామి కృప కటాక్షం ఉంటుందని చెప్పారు కార్యక్రమం లో ప్రముఖ్ శ్రీ మోతె. సమ్మిరెడ్డి, జగదీశ్, మల్యాల. రవి, గడ్డం. ఆంజనేయులు రంగనాధ స్వామి స్వరూప సరిత ఇంకా సేవ బాధ్యులు విశ్వాహిందు భజరగ్ దళ్ సభ్యులు పెద్దలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో విజయ శోభా యాత్రలో పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# అంగన్వాడి మొదటి సెంటర్లో పోషణ పక్షం చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

**అంగన్వాడి టీచర్ అంబాల విజయ**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ఐసిడిఎఫ్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లో అంగన్వాడీ టీచర్ అంబాల విజయ మాటాడుతూ. చిరుధాన్యాల ప్రాముఖ్యత అంటే చిరుధాన్యాలు రాగులు సజ్జలు కొర్రలు అరకలు తెల్ల జొన్నలు ఈ చిరుధాన్యాలతో రాగి జావా, రొట్టెలు,గడక ఇలాంటి పోషక ఆహార పదార్థాలు తినాలని తెలిపారు. ఇంకా రాగి జావాలో బెల్లం వేసి త్రాగాలని ఇందులో ఐరన్ ప్రోటీన్స్ వీటిలో ఎక్కువ లభిస్తాయి బి పి, షుగర్ లాంటివి తగ్గించడానికి ఎక్కువగా లభిస్తుందని తెలియజేశారు. తల్లులు. జమున,గౌతమి, సుకన్య, లక్ష్మి, అలేఖ్య, దుర్గం లావణ్య, సుమలత,రూప,పిట్టల హరీష్,రాజయ్య, ఆయా పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పంచముఖ నాగేంద్ర స్వామి కళ్యాణం



**తొర్రూరు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి )**
తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో 19వ వార్షికోత్సవ వేడుకలు శనివారం విశేష పూజ కార్యక్రమాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఓలేటి గీతాచార్యులు, యాదగిరి ఆచార్యులు, నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు ప్రారంభించారు. పంచసూక్త పఠనం తో గో క్షిరాభిషేకం, పంచమృత అభిషేకం, అష్టోత్తర పూజ, మహానివేదన, మంత్రపుష్పం కార్యక్రమాలను శాస్త్రీయంగా నిర్వహించారు. స్వామివారిని నూతన వస్త్రాలతో రకరకాల పుష్ప మాలలతో సుందరంగా అలంకరించారు. నిర్వహించిన కళ్యాణోత్సవంలో స్వామివారికి యజ్ఞోపవిత ధారణ, మధు పర్వం, మహా సంకల్పం మాంగల్య ధారణ కార్యక్రమాలను లోక కళ్యాణార్థం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో గోపారపు కౌశిక్– వినీషా దంపతులు నూతన వస్త్రాలు, మంగళసూత్రం స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపారపు నాగేశ్వరరావు –విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కల్లూరి నాగేంద్ర చారి–కళావతి, కోశాధికారి దార నాగ శివప్రసాద్–శేషు కుమారి, గౌరవ అధ్యక్షుడు చకిలేల నాగరాజు– అలివేలు దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గావ్ చలో - బస్తి చలో అభియాన్ (పల్లెకి పోదాం) బైక్ ర్యాలీ



**దామెర, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**
గావ్ చలో – బస్తి చలో అభియాన్ (పల్లెకి పోదాం) కార్యక్రమం లో భాగంగా బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. దామెర మండలం లాదెళ్ల గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకంలోనూ కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని, రేషన్ బియ్యం రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత బియ్యం అందజేస్తున్న కేంద్ర ప్రభుత్వంమే అని స్పష్టం చేశారు. సన్నబియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక కిలో మాత్రమే అని, మిగతా 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని వారు తెలిపారు. తెలంగాణ రైతుకు కాంగ్రెస్ పొడిచిన వెన్నుపోట్లు అన్ని ఇన్ని కావు, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అడుగడుగూన వంచనే, 14 నెలల్లో రేవంత్ సాధించింది ఏమిటంటే, ఆర్భాటంగా హామీలు ఇవ్వడం ఆశాభంగానికి గురిచేయడం, రైతుల ఉసురు పోసుకోవడం ఇంతకుమించి జరిగింది, ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. నీరుగారిపోయిన హామీల వరుసలో రైతు భరోసా,పంట బోనస్, రుణమాఫీలతో పాటు పంటల బీమా పథకం కూడా చేరిందని ఏద్దేవా చేశారు. గ్రామ పంచాయతీలకు ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రం నిధులిస్తే ఆ నిధులనుకూడా ముఖ్యమంత్రి లాక్కున్నాడని ఆరోపించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు ఇంకా ఎన్నో గ్రామాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని విజయచందర్ రెడ్డి గారు అన్నారు. అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ప్రతి కార్యకర్త కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర పథకాల గురించి గ్రామాల్లో బూత్ స్థాయి ప్రజలకు వివరించాలని మోడీగారి నాయకత్వంలో జాతీయ భద్రత, ఆర్టికల్ 370, రామ జన్మభూమి వంటి విజయాలు సాధించినట్లు ఆయన తెలిపారు. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, జంగిలి నాగరాజ్, అన్నబోయిన రోహిత్, మందాటి శ్రీకాంత్, బత్తుల సుమంత్, వేల్పుల సుధాకర్, పెంచాల జగన్, మాదాసి చిరంజీవి, రామంచి చిరంజీవి, మాందాటి ప్రశాంత్, డెంగు నవీన్, కన్నె కొమురయ్య, బత్తుల విశ్వంత్, ప్రణయ్ పాల్గొన్నారు. 34

## ట్రాక్టర్ బోల్తా పడటంతో మైనర్ అక్కడికక్కడే మృతి

**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
మండలంలోని మొండ్రాయి సమీపంలో ఉన్న గిర్ని తండాలో ఘోరం జరిగింది. ఇటుక బట్టి లో మట్టి లోడ్ తో వచ్చిన ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో మైనర్ బాలుడు అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది . వివరాల్లోకి వెళితే... శుక్రవారం రాత్రి బోడోనికుంట తండా నుంచి కొన్ని ట్రాక్టర్ లు ఓ రైతు పొలం నుంచి గిర్ని తండా గ్రామానికి సమీపంలో ఉన్న ఇటుక బట్టిలో అక్రమంగా మట్టిని రాత్రి 10 గంటల నుంచి మధ్య రాత్రి 2 గంటల వరకు మట్టిని తరలించారు. ఆ సమయంలో ఇటుక బట్టిలో పని చూస్తున్న మొండ్రాయి గ్రామానికి చెందిన మైనర్ బాలుడు తండా విగ్నేశ్వర్(17) మట్టి తో వస్తున్న ట్రాక్టర్ లోడింగ్ లిస్టును రాస్తున్నాడు. అదే సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ వెనుకాల డబ్బా డోర్ ను తియ్యమని చెప్పగా విఘ్నేశ్వర్ ఆ డోర్ తీసి బైటికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ చూసుకుండ వెనుక రివర్స్ కొట్టడంతో ట్రాలి మట్టి కుప్ప పై ఎక్కి ఒక పక్క వరగడంతో ఒక్క సారిగా పల్టీ కొట్టింది. మట్టి లోడ్ తో ఉన్న డబ్బా అక్కడే ఉన్న విఘ్నేశ్వర్ మిద పడడంతో అక్కడిక్కడే మృతి చెందడంతో పాటు తల నుజ్జు నుజ్జు అయ్యింది. ఏమైందో ఏమో తెలుసుకునే లోపే రెప్ప మూసి తెరిచే లోపే నిండు ప్రాణం గాలిలో కలిసి పోయింది. ఈ ఘటన శుక్రవారం రాత్రి 2. 10 నిమిషాలకు జరిగింది. అల్లారుముద్దుగా ఇంటికి పెద్దకొడుకు నిర్జీవంగా పడి ఉండడం చూసి మృతుడి తల్లి దండ్రులైన తండా భాషా అనితలు గుండెలు బాదుకుంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కోడకండ్ల ఎస్సై చింత రాజు రాత్రి 2గంటల ప్రాంతంలో ఘటన స్థలానికి చేరుకొని విచారణ చెయ్యగా బోడోనికుంట తండా గ్రామానికి చెందిన భూక్యా రవి ట్రాక్టర్ గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం మూడు నాలుగు గంటల తర్వాత మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలించిన ట్రాక్టర్లపై కేసు నమోదు చెయ్యాలని స్థానికులు చెబుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సకాలంలో ప్రోటోకాల్ ప్రకారం పంపిణీ చేయాలి

**గ్రామాల్లో అధికార పార్టీ చోట నాయకులు కావాలని చెక్కులు దగ్గర పెట్టుకొని జాప్యం**

**అధికారంలో ఉన్నాం కదా అని నిరుపేద కుటుంబాలను ఇబ్బంది పెడితే ఊరుకోం**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తిఏప్రిల్ , 12 (ప్రజాజ్యోతి):**
తమ్ముడు నీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ వచ్చింది అమ్మ మీ కళ్యాణ లక్ష్మి చెక్ వచ్చింది అబ్బా నీ చెక్కుల కోసం నేను ఎంత కష్టపడ్డానో తెలుసా? నేనే దగ్గర ఉండి మా వాళ్లే అని సార్ల తోటి చెప్పి నీ పని చేపించిన ఇగో చెక్కులు వచ్చినాయి తీసుకువచ్చి నేనే ఇస్తా అంటూ ఈ మధ్య గ్రామలలో అధికార పార్టీకి సంబంధించిన గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల విషయంలో బాధితులకు ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం పై భారతీయ జనతా పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ శనివారం నాడు మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. అనారోగ్య బారినపాడి హాస్పిటల్ కి వెళ్లి అప్పుల పాలైన నిరుపేద మధ్యతరగతి కుటుం బాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వస్తే అప్పులు తీర్చుకొనుట లో కొంత ఉపశ మానం కలుగుతుందని ఇలా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లేక ప్రభుత్వ మండల అధికారులు చేతుల మీదుగా బాధితులకు సకాలంలో ఇవ్వాలి. కానీ ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బాధితుల చెక్కులు వచ్చినప్పటికీ అధికార పార్టీలోనీ గ్రామ అధ్యక్షులు పార్టీ నాయకులు గ్రామంలో గల్లీ లీడర్లు కావాలని ఆ చెక్కులను అధికారంలో ఉన్నాం కదా అని ఆ చెక్కులను తీసుకుని వచ్చి వారి ఇంట్లో పెట్టుకుంటున్నారు. బాధితులు ఇంకా చెక్కుల విషయంలో జాప్యం ఎందుకు జరుగుతుందో అని ప్రభుత్వ మండల అధికారులను సంప్రదించగా వారు మీ చెక్కులను పలానా వారు వచ్చి తీసుకువెళ్లారు ఇంకా మీకు ఇవ్వలేదా అని సమాధానం చెప్పి బాధితులను తిప్పించుకుంటున్నారు. బాధితుడు ప్రభుత్వ మండల అధికారి నుండి చెక్కులు తీసుకువచ్చిన వారి గ్రామాలలోని ఇప్పుడు ఉన్న అధికార పార్టీ గ్రామ అధ్యక్షుడు నాయకులను అడగగా వారు నాకు ఈ రోజు పని ఉంది నేను రేపు ఇస్తా అంటూ చెక్కుల విషయంలో బాధితులకు కాలయాపన చేస్తున్నారు. ఈ విధానాన్ని ఎమ్మెల్యే లేదా ప్రభుత్వ అధికారులు కాకుండా అధికార పార్టీ నాయకులు చెక్కుల పంపిణీ విషయంలో జాప్యం చేస్తున్న విషయాన్ని గమనించి తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ చెక్కుల పంపిణీ విషయంలో విచారణలు చేపట్టి సకాలంలో బాధితులకు చెక్కులు అందేలా బాధ్యత తీసుకోవాలని లేని యెడల బాధితుల పక్షాన మా యొక్క తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. 38

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

**గణపురం ఎస్సై రేఖ అశోక్**



**గణపురం,ఏప్రిల్ , 12(ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లోఈ నెల 26తేదీన జరిగే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ కరే ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళాను గణపురం మండలో లోని నిరుద్యోగ యువతి యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చే సు కోవాలని ఎస్సై అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం గణపురం మండలంలోని గాంధీనగర్ మరియు మైలారం గ్రామాలలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ యొక్క జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతూ జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 15 లోపు గూగుల్ ఫామ్ క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ జాబ్ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి చదువుకున్న చదువులేని నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు అని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

## ఇళ్లులేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి.



**తొర్రూరు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి )**
బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు బీజేపీ ప్రతీ–ష్టాత్మకంగ చేపట్టిన గావ్ ఛలో –భస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం తొర్రూరు పట్టణంలో ఐదవ వార్డులో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ ప్రవాసీగా పాల్గొన్నారు. బూత్ కమిటీ సభ్యులతో కలిసి వార్డులో పర్యటించి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వపాఠశా లను సందర్శించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తో ముచ్చటించి ఉపాధ్యాయులతో పాఠశాల లో కనీస సౌకర్యాలు మద్యాహ్న భోజనం పై ఆరా తీయడం జరిగింది. అనంతరం వార్డులో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ళ సముదాయాన్ని పరిశీలించడం జరిగింది. పల్లె కుమా ర్ మాట్లాడు తూ తొర్రూరు పట్టణంలో చెర్లాపాలెం రోడ్డు నందు నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నా కూడా ఎవరికీ కేటాయించక పోవడం వల్ల అవి నిరుపయో గంగా మారాయి అని,ఇండ్ల చుట్టూరా పిచ్చి మొక్కలు కంప చెట్లు విరివిగా పెరిగిపోయి, ఇండ్ల కిటికీలు, అద్దాలు ధ్వంసం కాబడి ఉన్నాయని తెలిపారు. ఈడబుల్ బెడ్ రూం ఇళ్ళు ఊరికి దూరంగా ఉండటం మరియు ఈ ఇళ్ళలో ఎవరూ కూడా లేకపోవ డం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాల కు అడ్డాగా మారిపోయా యని, పేకాట, తాగుడు, డ్రగ్స్ వంటి వాటికి స్థావరంగా మారిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ డబుల్ బెడ్ రూం ఇళ్ళ సముదాయాన్ని అర్హులైన పేదలకు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం గా వదిలేయడం వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని అని, తొర్రూరు పట్టణంలో సొంత ఇల్లు లేని పేదలు చాలా మంది ఉన్నారు అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇళ్లు లేని. అర్హులైన వారికి ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు అందించి ప్రజా ధనాన్ని కాపాడే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. గావ్ ఛలో –భస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం ద్వారా మా ధృష్టికి వచ్చిన పలు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు క్రృషి చేస్తామని తెలిపారు. బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు ధరావత్ తేజస్, ధరావత్ రాజశేఖర్,నూ కల నవీన్,ధరావత్ సురేష్, కిరణ్,నాగేష్ పాల్గొన్నారు.

# "గావ్ చలో-బస్తీ చలో" అభియాన్



**నర్సంపేట,ఏప్రిల్ , 12(ప్రజాజ్యోతి):** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి ఆధ్వర్యంలో "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు %ఠ% రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు విచ్చేసి పార్టీ జెండానిఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి దేవాలయ పరిసర ప్రాంతాల్లో శుద్ధి చేయడం జరిగింది. గ్రామంలోని నిరుపయోగంగా ఉన్నటువంటి పల్లె దావకాన, ఉపయోగానికి రాని గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది. గ్రామంలోని కార్యకర్తలో ప్రతి ఒక్క గల్లి గల్లి తిరిగి సందర్శించడంజరిగింది. గ్రామంలోని ముఖ్యమైన కూడలిలో మహిళలతో గ్రామ పెద్దలతో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లాభర్దిదారుల కుటుంబాలను కలిసి కేంద్రం ఇచ్చినటువంటి పథకాల గురించి వివరించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి కుల పెద్ద మనుషులను కలిసి వారి కులానికి సంబంధించినటువంటి సమస్యల గురించి చర్చించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ధర్మారావు మాట్లాడుతూ..గత 45 ఏళ్ళ ప్రయాణంలో కార్యకర్తల త్యాగం శ్రమ సేవ భావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఈ ప్రయాణంలో ఆరు సంవత్సరాలు అటల్ బీహార్ వాజ్పేయి నేతృత్వంలో ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారి శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుంది రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు. రాష్ట్ర రైతంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు యంత్రికరణ మద్దతు ధర కిసాన్ సమ్మన్ నిధి సాయం బీమా రుణాలు అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వేచించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా



ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి కమ్మంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు వడ్డేపల్లి నరసింహారాములు, గొట్టికొప్పుల రాంబాబు,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ రామచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు నల్లబెల్లి మండల నాయకులు పాల్గొన్నారు.